NOTICE is hereby given that the 48th Annual General Meeting (AGM) of TANFAC INDUSTRIES LIMITED will be held on Monday, the 26th September 2022, at 12.00 PM through Video Conference (VC) / Other Audio Visual Means (OAVM), to transact the items of business as set out in the Notice to the AGM dated 23rd August, 2022.

The AGM will be convened in compliance with the applicable provisions of the Companies Act, 2013 and the Rules made thereunder (the Act), provisions of Securities and Exchange Board of India (SEBI) (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 and the provisions of General Circular No. 20/2020 dated 5th May 2020 read with General Circular No. 14/2020 dated 8th April 2020, General Circular No. 17/2020 dated 13th April 2020 and General Circular No. 02/2021 dated 13th January 2021 issued by the Ministry of Corporate Affairs, Government of India (MCA) read with Circular No. SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 dated 12th May 2020 and Circular No. SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11dated 15th January 2021 and SEBI/HO/CFD /CMD2/CIR/P/2022/62 dated May 13, 2022 respectively issued by SEBI and other applicable circulars issued by MCA/SEBI (collectively known as 'MCA and SEBI Circulars').

In compliance with the above provisions, the Notice of the 48th AGM and the Annual Report have been emailed only to those shareholders whose valid e-mail IDs are already registered with the Company / Depository Participant(s) as per master data available as of 2nd September, 2022 ('cut-off date' for this purpose). The electronic despatch of the Annual Report to members has been completed on Saturday, the 03rd September 2022.

The final dividend of Rs.5.50/- each as recommended by the Board of Directors in their meeting held on 6th May 2022, if declared at the Meeting, will be paid within the time prescribed under law, to those Members whose name appear on the Register of Members as on 19th September 2022. The dividend for the shares held in dematerialized form, will be paid to the Members whose names are furnished by National Securities Depository Limited and Central Depository Services (India) Limited as beneficial owners as on that date.

The Notice of 48th AGM and the Annual Report for the Financial Year 2021-22 are available on the Company's website www.tanfac.com, website of the Stock Exchange www.bseindia.com and website of the Central Depository Services (India) Limited (CDSL) www.evotingindia.com .

Instructions for Remote E-Voting and E-Voting during AGM :

Pursuant to Section 108 of The Companies Act, 2013, read with Rule 20 of The Companies (Management and Administration) Rules, 2014 and in terms of Regulation 44 of SEBI (LODR) Regulations, 2015, the Company is pleased to provide its Members the facility to remote e-voting and e-voting during the AGM (Insta Poll) provided during the AGM. Members who have cast their votes through remote e-voting prior to the AGM can attend the AGM but will not be entitled to cast their vote again.

The Members, whose name appears on the Register of Members / Register of Beneficial Owners maintained by the Depositories as on the cut off date for e-voting i.e. 19th September, 2022, shall be entitled to avail the facility of remote e-voting / e-voting at the AGM. Any person, who acquires shares and becomes Members of the Company after the email circulation of soft copy of Notice of the 48th AGM but before the cut-off date for remote e-voting / e-voting during AGM i.e. 19th September, 2022, may log on to https://www.evotingindia.com or mail to corpserv@integratedindia.in to know the procedure for e-voting.

The details of the manner of casting remote e-voting / e-voting during AGM are available in the Note No. 27 to the Notice of AGM and also posted in Company's website www.tanfac.com and CDSL website https://www.evotingindia.com. The remote e-voting period commences on Friday the 23rd September, 2022 at 9.00 A.M. and ends on Sunday, the 25th September, 2022 at 5.00 P.M. (EVSN 220819008). The remote e-voting module will be disabled for casting their vote by the Members beyond the said period and time. As mentioned above, members who have not voted during the e-voting period can avail the facility of e-voting through Insta Poll during the AGM.

In case of any queries or issues regarding remote e-voting, Members may either refer the "User Manual for Shareholders to cast their votes" and "User Manual for Shareholders to vote through m-voting" available at www.evotingindia.com under help section or write an email to helpdesk.evoting@cdslindia.com contact Deputy Manager, CDSL, 16th Floor, Phiroze Jeejeebhoy Towers, Dalal Street, Fort, Mumbai – 400 001, E-mail: helpdesk.evoting@cdslindia.com toll free number 1800 200 5533.

Book Closure :

Pursuant to Section 91 of the Companies Act, 2013 and the Rules made thereunder and in terms of Regulation 42 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, the Register of Members and Share transfer Books of the Company will remain closed from Tuesday, the 20th September, 2022 to Monday, the 26th September, 2022 (both days inclusive).

Shareholders are requested to carefully read all the notes set out in the Notice of the AGM and in particular, instructions for joining the AGM, manner of casting vote through remote e-voting and e-voting during AGM (Insta Poll).

By Order of the Board
For TANFAC INDUSTRIES LIMITED
H.NARAYANARAO
COMPANY SECRETARY

CUDDALORE
03.09.2022

Karnataka Bank Ltd.
Your Family Bank. Across India

Regd. & Head Office, P. B. No.599, Mahaveera Circle, Kankanady, Mangaluru-575 002. Dakshina Kannada District, Karnataka.	**Phone: 0824-2228103 E-Mail: legal.recovery@ktkbank.com Website: www.karnatakabank.com CIN: L85110KA1924PLC001128**

LEGAL AND RECOVERY DEPARTMENT

1) M/s Vijaya Chandra's Seeds No. 5-87-47/4, 6th Line, Chandramouli Nagar, Guntur- 522003.	**2) Mrs. S B Rani Prabhakar W/o Mr. Prabhakar Rao S L Prop: M/s Vijaya Chandra's Seeds,** D.No.1-9-4/A, Phanindra Grand Apartment, SVN Colony, Gujjanagundla, Guntur-522003.
3) Mr. Prabhakar Rao S L S/o Mr. S Gopala Rao, D.No.1-9-4/A, Phanindra Grand Apartment, SVN Colony, Gujjanagundla, Guntur-522003	**4) Mrs. Pushpavathi S W/o Mr. S Gopala Rao** Muthuru Village, Vatticheruku Mandal, Guntur - 522003.
5) Ms. Durga Bhavani Sudhireddy D/o Mr.Prabhakar Rao S L, D.No.50-90-64/2, Chandramoulinagar, Guntur - 522003.	

The **PS(SSI) A/c 2557000700085301 for Rs. 250.00 Lakh & PSDPN A/c No. 2557001400058301 dated 29.09.2020 for Rs. 20.00 lakh** availed by **You No. (1) M/s Vijaya Chandra's Seeds** represented by its proprietrix **You No. (2) Mrs. S B Rani Prabhakar** are the borrowers, **You No. (3) Mr. Prabhakar Rao S L, You No. (4) Mrs. Pushpavathi S & You No. (5) Ms. Durga Bhavani Sudhireddy** are the co-obligants / guarantors at our Guntur Branch has been classified as **Non Performing Assets on 31.03.2021 w.e.f 28.01.2021** and that action under SARFAESI Act has been initiated by issuing a detailed Demand Notice under Section 13(2)&(3) of Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 by the Authorised officer of the Bank on **11.10.2021** to the parties concerned. The said **Demand Notice** sent by speed post with acknowledgments to above mentioned address, has been returned undelivered. Hence, we have published the contents of the Demand Notice by way of this Notice by observing the procedures laid down in the SARFAESI Act 2002. The aggregate balance as on **10.10.2021** are as follows

Nature & Account No	Balance Outstanding	Rate of interest Interest (Compounded Monthly)	Interest to be added from
PS(SSI) A/c2557000700085301	Rs.2,81,16,055.11	13.08%	01.10.2021
PSDPN A/c2557001400058301	Rs.17,95,831.00	13.04%	29.09.2021
TOTAL	**Rs.2,99,11,886.11**		

You are called upon to pay the same within 60 days from the date of this paper publication.

BRIEF DESCRIPTION OF MORTGAGED PROPERTIES (SECURED ASSETS)

Item No.1: All that part and parcel of site property admeasuring 167 sq.yds Plot No.185 comprised in S.No. 174/4, 196/2 to 198/1 & 198/2 situated near FCI Godown, Gambheeram Village, Anandapuram Mandal, Vishakapatnam District standing in the name of Mr. Prabhakar Rao S L.

Item No.2: All that part and parcel of site property admeasuring 167 sq.yds Plot No.159 comprised in S.No.174/4, 196/2 to 198/1, & 198/2 situated near FCI Godown, Gambheeram Village, Anandapuram Mandal, Vishakapatnam District standing in the name of Mr. Prabhakar Rao S L.

Item No.3: All that part and parcel of residential site property admeasuring 401.3/9 sq. yds bearing D.No.51/2A, situated at Plot No 14 & 15, Patta No.1053, Block No. 27, Ramachandrapura Agraharam, Guntur standing in the name of Mrs. S B Rani Prabhakar

Item No.4: All that part and parcel of vacant site property Plot No.364 admeasuring 200.00 sq.yds situated at D.No.319, Nallapadu, Near Turkapalem Road, Guntur standing in the name of Mrs. S B Rani Prabhakar.

Item No.5: All that part and parcel of residential vacant site Plot no.679, Janachaitanya Layout Plots, Sai Arjun II Phase, D No.257/1E of Gorantla, present New Guntur Municipal Corporation limits, Guntur measuring 480 sq.yds standing in the name of Ms. Durga Bhavani Sudireddy.

Item No.6: All that part and parcel of residential vacant site Plot No.5, Nearest door No. 25-18-115, Old D No.9/2, R.S.D No. 51/2A, Ramachandrapura Agraharam, Guntur measuring 276.2/9 Sq.Yds standing in the name of Ms. Durga Bhavani Sudireddy.

Item No.7: All that part and parcel of residential site Plot No.1697 admeasuring 240 sq.yds situated at D.No.183 situated at Near Pond Gorantla Guntur in the name of Ms. Durga Bhavani Sudireddy.

Please note that I, the Authorised Officer of the secured creditor Bank intend to enforce the aforesaid security in the event of failure to discharge your liabilities in full on or before the expiry of 60 days from the date of this publication.

Further, your attention is drawn to the provisions of Section 13 (8) of the Act, wherein the time for redemption of mortgage is available only up to the date of publication of notice for public auction or inviting tenders.

Place: Manguluru. **Sd/- Chief Manager & Authorised Officer**
Date: 03.09.2022 **Karnataka Bank Ltd.,**

డ్రగ్స్ మూలాలపై జల్లెడ

• రాష్ట్రంలో నిఘా పెంచిన పోలీసులు • రోజుల తరబడి ఇతర రాష్ట్రాల్లో విచారణ

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

దేశ వ్యాప్తంగా డ్రగ్స్ మాఫియా విస్తరించింది. డ్రగ్స్ నివారణపై ప్రత్యేక నిఘా పెట్టిన రాష్ట్ర పోలీసులు దాని మూలాలపై దృష్టి సారించారు. దేశ వ్యాప్తంగా నెట్‌వర్క్ కలిగి ఉన్న డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్టు చేస్తున్నారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు, గంజాయి లేకుండా చేయాలని పోలీసులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నగర సిపి సివి ఆనంద్ నగర కమిషనరేట్ పరిధిలో 'హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్'ను ఏర్పాటు చేశారు. ఈ విభాగం డార్క్‌నెట్‌తోపాటు ఇతర సంస్థలపై దృష్టి సారించింది. దేశంలోని ఏ మూలనుంచైనా డ్రగ్స్ సరఫరా కాకుండా నివారించేందుకు పనిచేస్తోంది. ఈ వింగ్ కొద్ది నెలల్లోనే 58 కేసులు బుక్ చేసింది. 285 మందిని అరెస్టు చేసింది.

దాంతో డ్రగ్స్ స్మగ్లరు గోవా, ముంబయి, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో అడ్డా వేశారు. వారు నగరానికి రాకుండా ఇక్కడి ఏజెంట్లనే ఇతర రాష్ట్రాలకు రప్పించుకుని డ్రగ్స్ అందజేస్తున్నట్టు తెలిసింది. దర్యాప్తులో భాగంగా గోవా పోలీసులకు ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు స్థానిక పోలీసులు సహకరించడం లేదు. దాంతో రోజుల తరబడి అక్కడే నిఘా వేస్తున్న నగర పోలీసులకు ఒకరిద్దరు స్మగ్లరు మాత్రమే చిక్కుతున్నారు. గోవాలో నరేంద్ర ఆర్యాను అరెస్టు చేశారు. దాంతో గోవా పత్రికలు అక్కడి పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా కథనాలు ప్రచురించాయి. గోవా వార్తా పత్రికలు తెలంగాణ పోలీసులపై ప్రశంసలు కురిపించినట్టు వార్తలు వచ్చాయి.

జోరుగా చీకటి వ్యాపారం

గోవా, ఢిల్లీ, ముంబయి, రాజస్థాన్, బెంగళూరు తదితర రాష్ట్రాల్లో అడ్డావేస్తున్న నైజీరియన్లతోపాటు స్థానిక స్మగ్లర్లు దేశవ్యాప్తంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఎల్ఎస్‌డి, ఎండిఎంఎ, చరస్, ఎక్స్‌టసీ వంటి మాదక ద్రవ్యాలను దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్నారు. బీటెక్, ఇంజినీరింగ్ వంటి ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు, ఐటి ఉద్యోగులు, సంపన్నుల పిల్లలు, యువతను టార్గెట్ చేసుకుని డ్రగ్స్ దందా కొనసాగిస్తున్నారు. కోడ్ భాషలో ఐడీలు క్రియేట్ చేసుకుని డ్రగ్స్ వివరాలు, వాటి ధరలను ప్రదర్శిస్తున్నారు. ఎక్కడా పోలీసులకు చిక్కకుండా కొరియర్‌లో సరఫరా చేస్తున్నారు. ఒకసారి మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారే తర్వాత డ్రగ్స్ సరఫరాదారులుగా, ఏజెంట్లుగా మారుతున్నారు. ఇలాంటి తరుణంలో జాతీయ సంస్థల సమన్వయంతోనే డ్రగ్స్ స్మగ్లర్లను కట్టడి చేయగలుగుతాం. ఆలోచనకు వచ్చిన హైదరాబాద్ నగర సీపీ గత అనుభవాలతో డీఆర్ఐ, ఎన్‌సీబీలాంటి జాతీయ దర్యాప్తు సంస్థలతో సమన్వయం చేస్తున్నారు.

టోనీ... స్టార్‌బాయ్... ఆర్య

హర్యానాకు చెందిన నరేంద్ర ఆర్య గోవాలో డ్రగ్స్ మాఫియాకు సూత్రధారిగా మారాడు. పోలీసులు దాడి చేయకుండా భారీ భద్రత, అందుకు తోడుగా మేలిమి జాతి కుక్కలతో కాపలా ఏర్పాటు చేసుకున్నాడు. అలాంటి అడ్డాపై హైదరాబాద్ పోలీసులు ధైర్యంగా దాడి చేశారు. గోవా పోలీసులు సహకరించకున్నా కింగ్‌పిన్‌కు బేడీలు వేశారు. డ్రగ్స్ డాన్లుగా పేరొందిన స్టార్ బాయ్, టోనీలను అరెస్టు చేసేందుకు కొద్ది నెలల కిందట ముంబయి, ఢిల్లీలో ప్రయత్నించిన మన పోలీసులపై దాడులు జరిగిన విషయం తెలిసిందే. అయినా, ఐదారు కిలోమీటర్లు ఛేజింగ్ చేసి వేర్వేరు చోట్ల వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన స్మగ్లర్లను పట్టుకునే సమయంలో పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. ఈ క్రమంలో కొందరు పోలీసులకు గాయాలవుతున్నాయి. నిందితులు కాల్పులకు సైతం దిగితుండటం ఆందోళన కలిగిస్తోంది.

కోట్లలో కొరియర్స్

రోజుకు కోట్లలో కొరియర్స్ వస్తున్నాయి. కొరియర్స్‌లో డ్రగ్స్ వచ్చే అవకాశముంది. తల్లిదండ్రులు ఇంటికి వస్తున్న కొరియర్, పార్శిళ్లను విప్పి పరిశీలించాలి. కొరియర్ సంస్థలు ప్రత్యేకంగా స్క్యానర్లను ఏర్పాటు చేసుకుని పరిశీలించాలి. తల్లిదండ్రులు సైతం బాధ్యతగా వ్యవహరించి పిల్లలను రక్షించుకోవాలి.

సివి ఆనంద్, హైదరాబాద్ సిపి

నిరాశ, దిగ్భ్రాంతిలో రోగులు...

• వారి పరిస్థితి దారుణం
• నిమ్స్‌లో రోగులను పరామర్శించిన గవర్నర్

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వాస్పత్రిలో నిర్వహించిన కుటుంబ నియంత్రణ శిబిరంలో ఆపరేషన్లు చేయించుకుని ఇన్ఫెక్షన్ బారిన పడిన వారి పరిస్థితి దారుణంగా ఉందని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నిమ్స్‌కు వెళ్లిన ఆమె అక్కడ చికిత్స పొందుతున్న 11 మంది రోగులను పరామర్శించారు. వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ తర్వాత తమ ఆరోగ్య పరిస్థితి దిగజారిపోవడంపై మహిళలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. ఒక వైద్యురాలిగా వారికి నైతిక స్థైర్యాన్ని కల్పించేందుకు ఆస్పత్రికి వెళ్లినట్టు గవర్నర్ స్పష్టం చేశారు. చికిత్స పొందుతున్న ప్రతి ఒక్కరి బాధను ఓపిగా విన్నానని, అదే సమయంలో నిమ్స్‌లో వారు పొందుతున్న సౌకర్యాలు, చికిత్సకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నానని తెలిపారు. ఆ రోగులంతా ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు చెందిన వారని చెప్పారు. వారి దుస్థితిని చూసిన వెంటనే ఒక్కో రోగికి నిమ్స్‌లో చికిత్స పొందేందుకు వీలుగా తన విచక్షణాధికారంతో కూడిన గ్రాంట్ల నుంచి రూ.10 వేలు చొప్పున మంజూరు చేసినట్టు గవర్నర్ వివరించారు. రాజ్‌భవన్ నుంచి అవసరమైన పూర్తి సహకారం వారికి అందిస్తామని హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయులు దేశానికే నావికులు

• గవర్నర్, సిఎం టీచర్స్‌డే శుభాకాంక్షలు

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం వారు వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. ఉపాధ్యాయులు దేశానికి నావికులని గవర్నర్ పేర్కొన్నారు. జ్ఞానవంతమైన సమాజ నిర్మాణంలో వారి పాత్ర కీలకమని తెలిపారు. మంచి ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రతిభను గుర్తిస్తారని తమిళిసై చెప్పారు. చదువుతో పాటు సంస్కారం నేర్పుతూ రేపటి పౌరులుగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుతర బాధ్యతను ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారని సిఎం తెలిపారు. విద్యార్థి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణ సత్ఫలితాలనిస్తున్నదని పేర్కొన్నారు. పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

సింగపూర్‌లో ఘంటసాల శత జయంతి నిర్వహిస్తాం

• వంశీ ఆర్ట్స్ థియేటర్స్ అధినేత రామరాజు

ప్రజాశక్తి – కల్చరల్

సింగపూర్‌లో మహా గాయకుడు ఘంటసాల శత జయంతిని డిసెంబర్ 4న నిర్వహిస్తామని వంశీ ఆర్ట్స్ థియేటర్స్ అధినేత వంశీ రామరాజు తెలిపారు. శ్రీత్యాగరాయ గాన సభ ప్రధాన వేదికపై వంశీ ఆర్ట్స్, శుభోదయం గ్రూప్, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, సాంస్కృతిక కళా సారథి సింగపూర్ సంయుక్త నిర్వహణలో ఘంటసాల స్వర రాగ మహాయాగం 275వ వేదికలో 20కి పైగా గాయనీ గాయకులు నాలుగు గంటలపాటు నిరాటంకంగా నలభై పాటలను ఆలపించారు. వంశీ రామరాజు మాట్లాడుతూ ఆంతర్జాల వేదికగా 2021 డిసెంబర్ 4న ఘంటసాల స్వర రాగ మహా యజ్ఞం ప్రారంభించామని, వివిధ దేశాలలోని గాయనీగాయకులు పాటలు పంచుకున్నారని తెలిపారు. సుజనరంజని నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో ఆమెరిప్పలు కన్నారావు, శరత్, రామకృష్ణ, శివరాం కృష్ణ, శ్రీనివాస్, అర్జున వెంకటేశ్వరరావు, కమల, అఖిల, శారద సాయి, శ్యామల, సాయి పావని, సత్య దీప్తి, తదితరులు పాటలను ఆలపించారు. సుధామయి వ్యాఖ్యాన కర్తగా వ్యవహరించగా డాక్టర్ జి.సుధా దేవి, సుంకరపల్లి శైలజ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17న విద్రోహ దినం

• ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి రంగారావు

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

సెప్టెంబర్ 17 అనేది తెలంగాణ విద్రోహ దినోత్సవమని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1948 సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజలకు విద్రోహం జరిగిన రోజుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. దానిచుట్టూ బిజెపి-టిఆర్ఎస్-ఎంఐఎం విద్వేషపూరిత విధానాలతో రాజకీయం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అలాంటి వారిని తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వీరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పది లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచిందని గుర్తు చేశారు. మూడు వేల గ్రామాలను విముక్తి చేసిందని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాటం కీలక దశకు చేరిందనీ, నైజాం రాజ్యం కూలిపోయే పరిస్థితి వచ్చిందని వివరించారు. వారి కీలక విజయాలను మొదిపేయడానికే నెహ్రూ, పటేల్, నైజాం రాజు మంతనాలు జరిపారని ఆరోపించారు. నైజాం రాజు ముందస్తుగా వేసుకున్న ప్రణాళికలో భాగంగా 1948 సెప్టెంబర్ 17న పోలీస్ యాక్షన్ జరిగిందని పేర్కొన్నారు. నైజాం లొంగిపోయిందనీ, ఆయనకు పటేల్ సైన్యం రక్షణ, భద్రత కల్పించిందని విమర్శించారు. నైజాం రజాకార్ల కంటే పటేల్ సైన్యం చేతిలోనే ఎక్కువ మంది కమ్యూనిస్టు యోధులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు.

42 రోజుల్లో 22 మంది మృతి

• సర్కారు నుంచి స్పష్టత లేక తనువు చాలిస్తున్న విఆర్ఎలు
• దీక్షా శిబిరాల్లోనే కుప్పకూలుతున్న వైనం
• గుండెపోట్లు, ఆత్మహత్యలు, రోడ్డు ప్రమాదాల్లో పలువురి మరణం

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

ఇదిగో పేస్కేలు... అదిగో వారసత్వ ఉద్యోగాలు... వచ్చె వచ్చె ప్రమోషన్లు.. ఇగిస్తరు.. అగిస్తరు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అనే మాటలను వినడమే తప్ప ఆచరణలో ఆ హామీలు కించిత్తు ముందడుగు పడకపోవడంతో విఆర్ఎలు తీవ్ర కుంగుబాటుకు గురవుతున్నారు. వివరాలు సేకరించడం.. రేపోమాపో సర్కారు నుంచి కీలక ప్రకటన వస్తుందని కొండంత ఆశతో ఎదురుచూడటం వారికి పరిపాటుగా మారింది. తాము ప్రాణాలతో ఉండగానే సర్కారు నౌకరి చేశామనిపించుకోవాలనే చిరకాల కాంక్ష నెరవేరకుండానే కొందరు విఆర్ఎలు తనువు చాలిస్తున్నారు. దీక్షా శిబిరాల్లో కూర్చున్న వారు తమ బతుకులు బాగుపడేదెన్నడో అనే బెంగతో రోజురోజుకీ కుంగిపోతున్నారు. 42 రోజుల సమ్మె కాలంలో 22 మంది విఆర్ఎలు మరణించారు. వీరిలో కొందరు ఆత్మహత్యలు చేసుకోగా... కొందరు గుండెపోటుతో కాలం చేశారు.

డిమాండ్ల కోసం కాకుండా సర్కారిచ్చిన హామీలనే నెరవేర్చాలని సమ్మె చేస్తున్న విఆర్ఎలు రెండురోజులకొకరు చొప్పున చనిపోతున్నారంటే సమస్య ఎంత తీవ్రరూపం దాల్చిందో అర్థమవుతున్నది. తాజాగా ఆదివారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డివిజన్ నాగిరెడ్డిపల్లి మండలానికి చెందిన వెంకటేశ్ తనకు ఇక పేస్కేలు రాదోనేమోనన్న ఆందోళనకు గురై ఉరేసుకున్నాడు. హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన బొజ్జ వీరస్వామి అనే విఆర్ఎ 41 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోవడం లేదనే బెంగతో శనివారం గుండెపోటుకు గురై చనిపోయారు. దీంతో సహ విఆర్ఎలు రోడ్డుపై మృతదేహంతో నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఆగస్టు 28న వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగగిరి మండలానికి చెందిన కె.చెన్నమల్లు మరణించారు. కె.రాజేశ్వరి (పెద్దపల్లి), బోరుకుంట అక్కు (ఆసిఫాబాద్), గుజ్జెటి నర్సయ్య (మంచిర్యాల), తోట శంకరయ్య, ఉప్పరి పెద్దనర్సన్న, గంగవ్వ, కంత్రోతు భిక్షపతి, జి.ముత్తన్న, లింగవ్వ, సాయన్న, గంట చిన్నయ్య, బొగ్గు హనుమంతు, తాళ్లపెల్లి పెద్దన్న, ఇలా చాలా మంది మరణించిన వారి జాబితాలో ఉన్నారు. ఇసుక మాఫియా దాడిలో నిజామాబాద్ జిల్లాకు చెందిన గంగారం ఇటీవల హత్యకు గురయిన విషయం తెలిసిందే. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన చింతలపల్లి గ్రామానికి చెందిన మహిళా విఆర్ఎ శిరీషపైన సైతం ఇసుక మాఫియా దాడికి పాల్పడింది.

అవన్నీ సర్కారు హత్యలే.. : విఆర్ఎ జెఎసి

రాష్ట్రవ్యాప్తంగా విఆర్ఎ మిత్రులకు చేతులెత్తి మొక్కుతున్నాం ఎవ్వరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు. సమ్మె కాలంలో 22 మంది విఆర్ఎలు చనిపోయారు. ఇవన్నీ ప్రభుత్వ హత్యలే. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పేస్కేలు జీవోను విడుదల చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని వేడుకుంటున్నాం.

దళితబంధు దేశమంతా అమలు చేయాలి

• బిజెపికి మంత్రి కొప్పుల ఈశ్వర్ సవాల్

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

దళితులపై బిజెపికి ప్రేముంటే దేశవ్యాప్తంగా దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర దళిత అభివృద్ధి మంత్రి కొప్పుల ఈశ్వర్ సవాల్ విసిరారు. ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, కోరుకంటి చందర్, ఎమ్మెల్సీ ఎల్.రమణతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న దళితబంధు పథకంపై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే తన మేనిఫెస్టోలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. త్వరలోనే జిల్లాల్లో దళిత బంధుపై సమీక్షలు జరుపుతామన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకే తెలంగాణ విలీన దినోత్సవాన్ని బిజెపి వాడుకోవాలని చూస్తున్నదని విమర్శించారు.

ఆ మాటలు వెనక్కి తీసుకోవాలి : పల్లా

రైతు బంధు సమితి చైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మలా సీతారామన్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి అబద్ధాలు చెప్పారని విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుబంధు సరిగ్గా అమలు కావడం లేదని ఒక్క రైతు చెప్పారా? అంటూ ప్రశ్నించారు. కేంద్ర మంత్రి మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్థిక పరిజ్ఞానం లేని నిర్మలా సీతారామన్ ఆర్థికమంత్రిగా పనికిరారంటూ..వెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు.

'అప్పు' తిప్పలు

• పంట రుణాల కోసం రైతుల పాట్లు
• అరకొర రుణమాఫీతో అవస్థలు
• బకాయిలు చెల్లిస్తేనే లోనంటున్న బ్యాంకర్లు
• రెన్యూవల్‌తో సరిపెట్టుకుంటున్న కొందరు...
• వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న మరికొందరు

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

అప్పుకోసం అన్నదాతలు ముప్పు తిప్పలు పడుతున్నారు. పంట పెట్టుబడికి డబ్బులు లేక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. పాత రుణాలు చెల్లిస్తేనే కొత్త లోన్‌లిస్తామని బ్యాంకర్లు మెలిక పెడుతుండటంతో అష్టకష్టాలు పడుతున్నారు. ఏటా బ్యాంకర్లు పంట రుణాలివ్వాలని.. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు జిల్లా కలెక్టర్ బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి వార్షిక రుణలక్ష్యాన్ని నిర్దేశిస్తారు. ఈ మేరకు ఈ ఏడాది ఖమ్మం జిల్లా రుణ లక్ష్యంగా రూ.2,887.83 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. దీనిలో వానాకాలం కోసం రూ.1,733 కోట్లు ఇవ్వాలని ప్రణాళిక రూపొందించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుతో పాటు ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గ్రామీణ వికాస్ బ్యాంకులతో పాటు ఇతర బ్యాంకులను రుణ పంపిణీ కోసం ఎంపిక చేశారు. కానీ రుణమాఫీ అమలు కాకపోవడంతో పలు బ్యాంకులు వడ్డీ వసూలు చేస్తూ రెన్యూవల్ చేస్తున్నాయి. మరికొన్ని బ్యాంకులు మొత్తం రుణాలు చెల్లించిన వారికి కొత్త లోన్‌లు ఇస్తున్నాయి. బ్యాంకులు పెడుతున్న కొర్రీలతో విసిగి వేసారిన రైతులు ప్రయివేటు వడ్డీవ్యాపారుల దగ్గర వందకు రూ.రెండు నుంచి రూ.ఐదు వరకూ వడ్డీలకు తెచ్చుకుంటున్నారు. మార్కెట్‌లోని కమీషన్ ఏజెంట్లు ముందస్తుగా అధిక వడ్డీలకు పెట్టుబడులు పెట్టి రైతుల అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు అన్నదాతలు ఫైనాన్స్ సంస్థల్లో గోల్డ్ తాకట్టుపెట్టి రుణాలు తెచ్చుకుంటున్నారు. గోల్డ్ రేట్లు, షేర్ మార్కెట్ ఆధారంగా అధిక వడ్డీలు విధిస్తుండటంతో లబోదిబోమంటున్నారు.

పదోవంతు రైతులకూ రుణమాఫీ కాలేదు..

రాష్ట్రప్రభుత్వం రూ.లక్ష లోపు పంట రుణాలు మాఫీ చేస్తున్నట్టు 2018 శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రకటించింది. 2020 నుంచి దీన్ని అమలులో భాగంగా.. ఏడాదికి రూ.25వేల చొప్పున మాఫీ చేస్తామని ప్రకటించింది. అదీ 2014 ఏప్రిల్ నుంచి 2018 డిసెంబర్ 11 వరకు తీసుకున్న పంట రుణాలకు మాత్రమే వర్తిస్తోందని మెలిక పెట్టింది. కానీ చాలా మంది రైతులకు దీనిపై అవగాహన లేక అంతకుముందు, ఆ తర్వాత తీసుకున్న రుణాలకు సైతం వడ్డీలు చెల్లించడం లేదు. పూర్తిస్థాయి రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకులు కొత్త రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయి. పాత రుణం చెల్లిస్తేనే కొత్త లోన్ ఇస్తామని తెగేసి చెబుతున్నాయి. వడ్డీ చెల్లిస్తే రెన్యూవల్ చేస్తామనడంతో గత్యంతరం లేక కొందరు రైతులు బయట అప్పుచేసి మరీ రెన్యూవల్ చేయించుకుంటున్నారు. నాలుగేళ్లు గడుస్తున్నా జిల్లాలో పదోవంతు రైతులకు కూడా రుణమాఫీ కాలేదు. జిల్లాలో 3,25,321 మంది రైతులను అర్హులుగా గుర్తించి రూ.2,424.36 కోట్ల పంట రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి వరకు 25,553 మంది రైతులకు చెందిన రూ.38.79 కోట్లు మాత్రమే మాఫీ చేసింది. మిగిలిన 2,99,768 మంది రైతులకు చెందిన రూ.2,389.60 కోట్ల రుణాలు మాఫీ కావాల్సి ఉంది.

బ్యాంకుల వారీగా రుణలక్ష్యం

ఖమ్మం జిల్లాలో వానాకాలం పంట రుణలక్ష్యంగా రూ.1,733 కోట్లు ఇవ్వాలని నిర్ధారించారు. దీనిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రూ.561 కోట్లు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.251, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.241, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ రూ.198, ఇతర బ్యాంకులు రూ.482 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. కానీ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడునెలలు అవుతున్నా దీనిలో పావలా వంతైనా రైతులకు అందలేదు.

మార్టిగేజ్ మెలికతో ఇక్కట్లు..

రుణ మంజూరు విషయంలో పాస్‌పుస్తకాన్ని తాకట్టుపెట్టుకోవద్దని ప్రభుత్వం ఆదేశించినా ఆ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. పైగా పాస్‌బుక్ ఇవ్వడంతో పాటు మార్టిగేజ్ చేస్తేనే రుణాలిస్తామని బ్యాంకులు మెలిక పెడుతున్నాయి. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నుంచి పంట రుణం పొందాలంటే రూ.10వేలు డిపాజిట్ చేయడంతో పాటు సంబంధిత భూమిని మార్టిగేజ్ చేయాలి. ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంకు, ఇతరత్ర బ్యాంకుల్లో మాత్రం రూ.లక్షకు పైగా క్రాప్ లోన్ తీసుకుంటే సంబంధిత భూమిని తనఖా పెట్టాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

గోల్డ్‌లోన్‌తో గోసపడుతున్నా..

పాత రుణం మాఫీ కాకపోవడంతో బ్యాంకులు కొత్త లోన్లు ఇవ్వట్లేదు. గత్యంతరం లేక ఖమ్మంలోని పాత పురపాలక సంఘం ఎదురుగా షాదీఖానా సమీపంలో ఉన్న ఓ ప్రయివేటు ఫైనాన్స్ సంస్థలో బంగారం తాకట్టుపెట్టి రూ.లక్షన్నర వరకూ అప్పుతీసుకున్నాను. నెలకు వడ్డీ రూ.మూడు వేలకు పైగా పడుతోంది. ఒక్కనెల వడ్డీ చెల్లించకపోయినా వడ్డీరేటు పెరుగుతోంది. బ్యాంకులు తక్కువ వడ్డీకి గోల్డ్‌లోన్ ఇస్తున్నా.. పది గ్రాములకు గ్రాము లెస్ చేస్తుండటంతో డబ్బులు తక్కువ వస్తాయని ప్రయివేటుగా తీసుకుంటే ఇబ్బంది పడుతున్నా.

– వై.శ్రీనివాసరావు, జానకీపురం, బోనకల్ మండలం

రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలి

ప్రభుత్వం రూ.లక్షలోపు పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించి ఒక్క దఫాగా కాకుండా రూ.25వేల చొప్పున మాఫీ చేస్తోంది. అదీ సక్రమంగా అమలుకాకపోవడంతో రైతులు కొత్త రుణాలు పొందలేకపోతున్నారు. ఇప్పటికీ సగం మంది రైతులకూ రూ.50వేల రుణమాఫీ చేయలేదు. రుణమాఫీ పథకాన్ని నీరుగార్చే చర్యలు సరికాదు. రుణమాఫీ చేసి కొత్త రుణాలిచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

గత సమావేశాల్లోని ప్రశ్నలకు జవాబులివ్వండి..

• అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలి
• అసెంబ్లీ, మండలి సమావేశాల నిర్వహణపై స్పీకర్ పోచారం, చైర్మన్ గుత్తా

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

గత శాసనసభ సమావేశాల్లో సభ్యులు వేసిన ప్రశ్నలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న జవాబులను వెంటనే పంపించాలని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలంటూ ఆయన సూచించారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో జవాబులు రూపొందించాలని ఆయన కోరారు. మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఆయన సంబంధిత అధికారులతో ఆదివారం బాన్సువాడ నుంచి టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు. రాష్ట్ర శాసనసభా సమావేశాల తీరు దేశానికే ఆదర్శంగా ఉందంటూ పోచారం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రతీ అంశంపై సమగ్రంగా చర్చించటం ద్వారా సభ హుందాతనాన్ని, ఔన్నత్యాన్ని కాపాడాలంటూ ప్రతిపక్షాలకు సూచించారు. సమావేశాలను పారదర్శకంగా నిర్వహించటానికి వీలుగా ప్రభుత్వం, అధికారులు సహకరించాలని కోరారు. సమావేశాలు పూర్తయ్యేంత వరకూ అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలనీ, ప్రతీ శాఖ తరపున ఒక నోడల్ అధికారిని నియమించుకోవాలని సూచించారు. కరోనా ప్రభావం తగ్గినప్పటికీ ఎవరికైనా లక్షణాలుంటే వెంటనే కోవిడ్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అసెంబ్లీ ఆవరణలోని డిస్పెన్సరీలో కరోనా టెస్టింగ్ కిట్లు, బూస్టర్ డోస్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హైదరాబాద్ నుంచి మాట్లాడుతూ... మండలి గత సమావేశాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే విధంగా కొనసాగించేందుకు సహకరించాలంటూ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. టెలీ కాన్ఫరెన్సులో అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నర్సింహాచార్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్‌రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

త్వరలో డిప్యూటీ కలెక్టర్లకు పదోన్నతులు

• సీనియార్టీ జాబితా పంపాలని సిసిఎల్ఎకు ఆదేశాలు

ప్రజాశక్తి –హైదరాబాద్ బ్యూరో

డిప్యూటీ కలెక్టర్లకు త్వరలో పదోన్నతులు రాబోతున్నాయి. వారిని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీనియార్టీ జాబితాను ఈ నెల ఆరో తేదీలోపు అందజేయాలని సిసిఎల్ఎకు రాష్ట్ర సర్కారు ఆదేశాలు జారీ చేసింది. రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం జాబితా ఇవ్వాలని సూచించింది. 31 జిల్లా రెవెన్యూ అధికారుల పోస్టులతో పాటు నాలుగు అదనపు కలెక్టర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో ఆయా పోస్టుల భర్తీ కోసం పదోన్నతులు ఇవ్వాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది.